News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :223 | ఖమ్మం | గురువారం, సెప్టెంబర్ 17, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## మెటాను ఇక సాధారణ మధ్యవర్తిగా పరిగణించలేం

- మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందే'
- కేంద్రం కీలక ప్రకటన!
- మెటాను ఇక సాధారణ ఇంటర్మీడియరీగా చూడలేమన్న ప్రభుత్వ వర్గాలు
- లీగల్ ఇమ్యూనిటీపై తుది నిర్ణయం న్యాయస్థానాలదేనని వ్యాఖ్యలు



# ధరణి పేరిట దోపిడీ

- రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారింది
- ఉమ్మడి రాష్ట్రంలో సమస్యలపై చర్చ చేపట్టాలి
- తెలంగాణ ఏర్పాటు, 22ఏ జాబితా సమస్యలు, కోర్టు తీర్పులు అంశాలపై చర్చ చేపట్టాలి
- సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అసెంబ్లీలో 22ఏ మాట్లాడారు.
- ధరణితో ఇష్టారాజ్యంగా భూముల బదిలీ
- మాఫియా చేతుల్లోకి కోట్ల మంది డేటా
- త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతాం
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

22ఏతో తెలంగాణ ప్రభుత్వం పేదలను వేధిస్తోందని ఆరోపణలు వచ్చాయన్న సీఎం రేవంత్ రెడ్డి... తమపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమపై వచ్చిన ఆరోపణల కారణంగా 22ఏ అంశంపై చర్చ చేపట్టామనని తెలిపారు. అసెంబ్లీలో 22ఏ సీఎం మాట్లాడారు. సమస్య జఠిలానికి కారణమెవరో వివరిద్దామని సభలో చర్చ చేపట్టామని, ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రాలేదని తమ బాధ్యత నుంచి వెనక్కి పోలేదన్నాప. వివాదానికి ముగింపు పలకాలని సభ్యులు కోరితేనే చర్చ చేపట్టామని వెల్లడించారు. నాటి అవకతవకలు బయటపడతాయని భావించారు ఎల్‌నినో కారణంగా పంటలకు ఇబ్బందులు వస్తున్నాయనన్న రేవంత్ రెడ్డి ప్రధాన సమస్యలపై చర్చ నుంచి తప్పించుకునేందుకే విపక్షం యత్నిస్తోందని విమర్శించారు. చర్చ ద్వారా తమ లోపాలు బయటపడతాయని విపక్షం భావిస్తోందని, 22ఏలో బీఆర్ఎస్ హయాం నాటి అవకతవకలు బయటపడతాయని భావించారని వెల్లడించారు. "1965లో భూదాన్ చట్టం వచ్చింది. 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం 1 ఆఫ్ 70 చట్టం తెచ్చింది. గిరిజనుల భూములను

వివరాలు 2లో..




## లింగ సమానత్వ సూచీలో 131వ స్థానంలో భారత్

- 'గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్- 2026'ను విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
- 131వ స్థానంలో నిలిచిన భారత్
- వరుసగా 16వసారి తొలి ర్యాంకు దక్కించుకున్న ఐస్‌లాండ్

# గణేశ్ నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థుల మృత్యువాత

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గవర్నర్, సీఎం
- వినాయక నిమజ్జనానికి వెళ్లిన ఆరుగురు విద్యార్థులు మృత్యుఒడిలోకి చేరిన ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది
- దీంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## భారత్, అమెరికా ఉమ్మడి సైనిక విన్యాసాలు

- ఔలీ కొండల్లో డ్రోన్లు, ఆధునిక ఆయుధాలతో డ్రిల్స్
- ఉత్తరాఖండ్‌లో 'యుద్ధ అభ్యాస్-2026' 22వ ఎడిషన్ ఉమ్మడి సైనిక విన్యాసాలు
- డ్రిల్స్‌లో పాల్గొన్న 600 మంది సైనిక సిబ్బంది
- రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఆధునిక ఆయుధ వ్యవస్థల ప్రదర్శన



# భూభారతి కాదు.. భూహారితి

- చర్చకు పొంగులేటి వస్తారా?.. లేక సీఎం రేవంత్ వస్తారా?
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు
- తాము ప్రభుత్వం అవినీతి మీద ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారు
- ఎన్నికల అఫడవిట్‌లో చూపించనవే సభలో రేవంత్‌రెడ్డి చెప్పారు
- భూభారతి స్కామ్ మీద సిట్టింగ్ జడ్జితో విచారణ ఎందుకు జరిపించరు?




హైదరాబాద్

తమ హయాంలో భూముల రిజిస్ట్రేషన్లు ఆగాయని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు సవాల్ విసిరారు. తనతో చర్చకు మంత్రి పొంగులేటి వస్తారా?, లేక సీఎం రేవంతే వస్తారో? తేల్చుకోవాలని చాలెంజ్ చేశారు. తాము ప్రభుత్వం అవినీతి మీద ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని ధ్వజమెత్తారు హరీష్‌రావు. (బుధవారం, సెప్టెంబర్ 16వ తేదీ) తెలంగాణ భవన్ నుంచి మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. ఎన్నికల అఫడవిట్‌లో చూపించనవే సభలో రేవంత్‌రెడ్డి చెప్పారని హరీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో రిజిస్ట్రేషన్లు ఆగాయంటే తన ముక్కును నేలకు

వివరాలు 2లో..




మక్కాపై డ్రోన్ దాడి యత్నం..

## స్పందించిన భారత్

- మక్కా సమీపంలో డ్రోన్ దాడి యత్నంపై భారత్ ఆందోళన
- దాడిని విజయవంతంగా తిప్పికొట్టిన సౌదీ అరేబియా
- ఇది ఉగ్రచర్యేనని, రెచ్చగొట్టే ప్రయత్నమని సౌదీ ప్రకటన
- సౌదీ సార్వభౌమాధికారంపై దాడులను ఖండించిన భారత్

# సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అంగీకారం

- తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధం
- సీఎం రేవంత్‌రెడ్డితో తెలిపిన సింగపూర్ బృందం
- మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ ప్రణాళికలను అసెంబ్లీ ఛాంబర్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరణ
- గ్లోబల్ సమ్మిట్‌కు రావాలంటూ సింగపూర్ బృందాన్ని ఆహ్వానం
- మూసీ పునరుజ్జీవంతో నైట్ ఎకానమీకి ప్రోత్సాహం




హైదరాబాద్

తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం తెలిపింది. ఈ మేరకు అసెంబ్లీ ఛాంబర్లో సింగపూర్ ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ నిర్వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడమే కాకుండా రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారిని కోరారు. దీంతో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలించే అంశాలు, ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల గురించి కూడా సీఎం వారికి సమగ్రంగా వివరించారు. సమావేశంలో సింగపూర్ ప్రతినిధి బృందానికి సీఎం రేవంత్‌రెడ్డి మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు.

వివరాలు 2లో..

## కన్నడ లెజెండ్ అనంత్ నాగ్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం

- భారతీయ సినిమాకు చేసిన సేవలకుగాను ఈ పురస్కారం..
- సెప్టెంబర్ 22న గుజరాత్‌లో అవార్డు ప్రదానం
- అనంత్ నాగ్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 300కి పైగా చిత్రాలు, 'మాల్గుడి డేస్'తో దేశవ్యాప్త గుర్తింపు



# ధరణి పేరిట దోపిడీ

-మొదటిపేజీ తరువాయి

కాపాడేందుకు 1 ఆఫ్ 70 చట్టం తెచ్చింది. 1 ఆఫ్ 70 చట్టం ద్వారా గిరిజనుల భూములను గిరిజనేతరులు కొనడం నిషిద్ధం. భూమి మీద తెచ్చిన చరిత్రాత్మక చట్టం ల్యాండ్ సీలింగ్ యాక్ట్. మిగులు భూములను పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం పంచిపెట్టింది. 1975లో అసైన్డ్ భూముల అమ్మకాలను నిషేధిస్తూ చట్టం తెచ్చింది. 2006లో అటవీచట్టం తెచ్చి పోడు భూములను సాగు చేసుకునేవారికి అండగా నిలిచింది. 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ఇందిరాగాంధీ పేదలకు పంచి పెట్టారు. పది లక్షల ఎకరాల పోడు భూములను పేదలకు పంచారు"

రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారింది

భూముల సమస్య వారసత్వంగా ఎలా వచ్చిందనే దానిపై చర్చ చేపట్టాలని, నిజాం సర్కారు, ఉమ్మడి రాష్ట్రంలో సమస్యలపై చర్చ చేపట్టాలని, తెలంగాణ ఏర్పాటు, 22ఏ జాబితా సమస్యలు, కోర్టు తీర్పులు అంశాలపై చర్చ చేపట్టాలని రేవంత్ రెడ్డి కోరారు. కొందరు కొల్లగొట్టిన వేల ఎకరాల వివరాలను సభ ముందుంచుతామని స్పష్టం చేశారు. ధరణి పేరిట దోపిడీ రూ.లక్షల కోట్ల ఆస్తి కొందరి చేతుల్లోకి మారిందని, నిషేధిత భూముల సమస్యను మరింత జఠిలం చేశారని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సృష్టించిన భూతం అందరినీ మింగేస్తుందని తప్పుడు ప్రచారం చేశారని, పొంగులేటిపై కక్షాపూరిత ఆలోచనతో అబద్ధాలు ప్రచారాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలకు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వం కారణం కాదని, శ్రీనివాస్‌రెడ్డిది ఎంత బాధ్యతో ప్రభుత్వానిది అంతే బాధ్యతని తెలిపారు. వారసత్వ సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.

ఎకరాలు గజాలుగా మారినపుడు భూమి తగ్గిపోయింది

నిజాం సర్కారు హయాంలో 60 శాతం దివానీ భూములేనని, 60 శాతం భూముల్లో ఆదాయం ప్రభుత్వం తీసుకుని అభివృద్ధికి వాడేదని, నిజాం హయాంలో 40 శాతం భూములు నాన్ దివానీ కింద ఉండేవని సీఎం తెలిపారు. 40 శాతం భూముల్లో వచ్చే ఆదాయాన్ని నిజాం కుటుంబానికి వాడుకున్నారని, అద్భుత పాలన అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడు నిజాం సర్కారని కొనియాడారు.

నిజాం వద్ద ఉన్న 40 శాతం భూములు జాగీర్దార్లు, సర్ఫేఖాస్ వద్ద ఉండేవని, నిజాం సర్కారు 60 శాతం భూములను కొలిచి హద్దులు నిర్ణయించారని పేర్కొన్నారు. నిజాం అధీనంలో ఉన్న 40 శాతం భూములు ఎన్ని అనేది సరిగా తెలియదని, ఎకరాలు గజాలుగా మారినపుడు భూమి తగ్గిపోయిందని, ప్రభుత్వ భూముల నుంచి ప్రైవేటుకు మారడం వల్ల సమస్యలని, 1948 నుంచి 1954 వరకు భూముల వివరాలు నమోదు చేశారని వెల్లడించారు. ఆరేళ్లపాటు వివరాలు నమోదు చేసి చసాల్ పహానీ రూపొందించారని, ఇప్పటికీ మనకు ఉన్న అధికారిక రికార్డులు కాస్రా పహానీయేనని, కాస్రా పహానీలో అనుమానం వస్తే చసాల్ పహానీ వెతుకుతారని పేర్కొన్నారు.

### పార్టీలతో సంబంధాలు ముగుస్తాయి

ఆదర్శంగా ఉండాల్సిన నేతలు వికృత చేష్టలతో వ్యవహరిస్తున్నారని, సభ అధ్యక్షుడికి ఇచ్చే గౌరవం మేరకు సభ నడుస్తుందని అన్నారు. స్పీకర్‌గా ఎన్నుకున్నాక పార్టీలతో ఉన్న సంబంధాలు ముగుస్తాయని, సభలో ఉన్న ప్రతి సభ్యుడి హక్కులు కాపాడేందుకు స్పీకర్ కృషిచేస్తారని కొనియాడారు. సభ నిర్వహణపై గత ప్రభుత్వం కమిటీ నియమించి నిబంధనలు పెట్టారని, సభలో ప్లకార్డులు, నినాదాల ఫ్లెక్సీలు, నినాదాల దుస్తులతో రావొద్దని నిబంధన పెట్టారని గుర్తు చేసుకున్నారు. గత నిబంధనలు అమలు చేయాలని స్పీకర్ అసెంబ్లీ సెక్రటరీ ద్వారా పోలీసులను ఆదేశించారని, స్పీకర్ ఆదేశాలను పోలీసులు అమలు చేస్తున్నారని తెలిపారు.

### మహిళలను కించపరిచేలా వ్యవహరించారు

పార్లమెంటు నిబంధనలను స్పీకర్ అమలు చేస్తున్నారని, నినాదాల దుస్తులతో రాకూడదని స్పీకర్ ఆదేశిస్తే ఎవరూ రాకూడదని, రాహుల్, ప్రియాంక, ఖర్గే ఎవరైనా స్పీకర్ ఆదేశాలు పాటించాల్సిందేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ నిబంధనల మేరకు సభను స్పీకర్ నిర్వహిస్తారని, నిబంధనలు లేకపోతే పార్లమెంటు నిర్వహణను అనుసరిస్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ వద్ద పోలీసులు,



మహిళలను కించపరిచేలా వ్యవహరించారని, అర్ధనగ్న ప్రదర్శనలతో పోలీసులను దూషించారని, సభ అధ్యక్షుడిపై కూడా అవమానకరంగా మాట్లాడారని ఆరోపించారు. సభ్యులు క్షమాపణ చెప్పి లేవనెత్తిన అంశాలపై చర్చిస్తారని స్పీకర్ మైకు ఇచ్చారని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సభ్యులను సమావేశాల నుంచి బహిష్కరించారని తెలిపారు.

ధరణి ద్వారా బీఆర్ఎస్ నేతలు భూములను ఇష్టారాజ్యంగా బదిలీ చేసుకున్నారు

తెలంగాణ ప్రజలకు చెందిన భూముల సంపూర్ణ సమాచారాన్ని మాఫియా చేతికి ఇచ్చారని మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో అవినీతి తర్వాత కేసీఆర్ కన్ను భూములపై పడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. భూ దోపిడీ గురించి చేసిన ఆలోచనల నుంచే ధరణి అనే పురుగు పుట్టిందని, అదే భూతమై సమాజాన్ని పట్టి పీడిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. కోట్ల ఎకరాల భూములకు సంబంధించిన డేటా మాఫియా చేతిలో బీఆర్ఎస్ నాయకులు పెట్టారని ఆరోపించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా ధరణిపై జరిగిన చర్చలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్, సోమేశ్ కుమార్ తమ మెదడు రంగరించి ధరణి తయారు చేశామని గొప్పలు చెప్పారని, ఆయన చెప్పింది పచ్చి అబద్ధమని సీఎం మండిపడ్డారు.

### మాఫియా చేతుల్లోకి కోట్ల మంది డేటా

2021 నాటికి 21 లక్షల 93వేల 50 ఎకరాలను పార్టు బి కింద నిషేధిత జాబితాలో పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2023 నాటికి ధరణితో తెలంగాణ సమాజానికి కేసీఆర్ గుండు కొట్టారని విమర్శించారు. ధరణిని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నేతలు విచ్చలవిడిగా సంపాదించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు, దళారీలు వేర్వేరు కాదని ఇద్దరూ ఒకటేనని రేవంత్ రెడ్డి అన్నారు. కండువా వేస్తే బీఆర్ఎస్ నేత, కండువా తీస్తే దళారీ అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చాక భూముల సమస్య పరిష్కారం కోసం తలలు బద్దలు కొట్టుకున్నామన్నారు. తెలంగాణకు చెందిన 2.5కోట్ల ఎకరాల భూమి డేటా మాఫియా చేతికి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు చెందిన భూముల సంపూర్ణ సమాచారాన్ని మాఫియా చేతికి ఇచ్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సభలో ఉన్నప్పుడే 22ఏ బండారం బయటపెట్టాలని భావించానని తెలిపారు. ఆ విషయం తెలిసి కావాలనే బీఆర్ఎస్ సభ్యులు సస్పెండ్ అయ్యేలా వ్యవహరించారన్నారు. బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి పారిపోయారని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

### ఒడిశాలో మొదలైంది

ధరణి 2010లో ఒడిశాలో మొదలైందని రేవంత్ రెడ్డి అన్నారు. 2014లో కాగ్ ధరణిపై తీవ్రంగా ఆక్షేపించిందన్నారు. 2018లో ధరణి కాంట్రాక్టును ఐఎల్ఎఫ్ఎస్ దక్కించుకుందని వివరించారు. ఐఎల్ఎఫ్ఎస్, ధరణిని టెరాసిస్ అనే కంపెనీకి అమ్ముకుందని విమర్శించారు. టెరాసిస్ కంపెనీలో శ్రీధరరాజుకు వాటా ఉందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

### కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చ సందర్భంగా కేసీఆర్ కుటుంబ భూములు వివరాలు వెల్లడించారు గత ప్రభుత్వంలో అక్రమంగా ఆస్తులు సంపాదించారని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి 30 రోజుల్లో విచారణ జరపాలని స్పష్టం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో 295 ఎకరాల భూమి ఉందని తెలిపారు. అసెంబ్లీలో 22ఏ అంశంపై చర్చ సందర్భంగా కేసీఆర్ కుటుంబ భూములు వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ఆస్తులు సంపాదించారని ఆరోపించారు. 700 ఎకరాల ఫామ్‌హౌస్ కేసీఆర్‌కు ఉందా లేదా తేల్చాలని స్పష్టం చేశారు. 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కేసీఆర్ ఎందుకు చెప్పలేదని నిలదీశారు. ఫామ్‌హౌస్‌లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచిపెడతానని, శుద్ధి చేసిన చోటే దళితులకు భూములిచ్చి యజమానులను చేస్తానని ఘంటాపథంగా చెప్పారు.

### త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతాం

మొత్తం రూ.లక్ష కోట్ల భూకుంభకోణం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూకుంభకోణంపై స్పెషల్ ఎంక్వయిరీ టీమ్ (ఎస్ఈటీ), మొత్తం భూకుంభకోణంపై నెలరోజుల్లో నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు చెప్పింది ధరణి పార్ట్- 1 మాత్రమేనని, త్వరలోనే ధరణి పార్ట్-2 అక్రమాలు బయటపెడతామని వెల్లడిచారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఉన్నప్పుడే అన్నీ బయటపెడతామని తెలిపారు. ఈసారి సమావేశాలకు బీఆర్ఎస్ సభ్యులు వచ్చేలా స్పీకర్ చూడాలని కోరారు. తన కళ్లల్లోకి చూసి మాట్లాడే ధైర్యం వాళ్లకు ఉండదని, టీజీఐఐసీ భూముల్లో జరిగిన అక్రమాలను బడ్జెట్ సెషన్‌లో బయటపెడతామని స్పష్టం చేశారు.

### భూసేకరణ జాబితాలోంచి తర్వాత తొలగించారు

హరీశ్‌రావుకు రంగనాయకసాగర్ పరిధిలో భూమి ఉందని, రంగనాయకసాగర్ ప్రాంతంలో హరీశ్‌రావు భూమి కొన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. రిజర్వాయర్ కోసం ఇరిగేషన్ శాఖ భూసేకరణ చేసిందని, హరీశ్‌రావు కొన్న భూమిని భూసేకరణ జాబితాలోంచి తర్వాత తొలగించారని, రామంచ సర్వే నం.4.20 ఎకరాలకు గాను ఒక ఎకరం తీసుకున్నారని పేర్కొన్నారు. భూసేకరణ రైతలకు ఎకరాకు రూ.6.20 లక్షల చొప్పున చెల్లించిందని, హరీశ్‌రావు మాత్రం రైతుల నుంచి రూ.2.50 లక్షల చొప్పున కొనుగోలు చేసినట్లు రికార్డులు ఉన్నాయని, రంగనాయకసాగర్ ఫామ్‌హౌస్‌కు రూ.5.33 కోట్లతో బీటీ రోడ్డు వేయించుకున్నారని, సిద్దిపేట మున్సిపాలిటీ నిధులతో టెండర్లు కూడా లేకుండా రోడ్డు వేయించుకున్నారని వెల్లడించారు.

ఫామ్‌హౌస్‌లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచిపెడతా: రేవంత్‌రెడ్డి (జుఒ దీష్ఖుతీఫ్)

ధరణిని అడ్డుపెట్టుకుని హరీశ్‌రావు మామ, సోదరుడు 94 ఎకరాల భూమిని కొల్లగొట్టారని, హరీశ్‌రావు మామ కూడా 93.33 ఎకరాల భూమిని గౌరవ్ పురానా పేరు ఉంటే ఎం.హనుమంతరావు పేరు మీదకు మార్చారని సీఎం ఆరోపించారు. 2022లో రాజ్ హైటెక్ ఫామ్ లిమిటెడ్ మీదకు మార్చుకున్నారని, రాజ్ హైటెక్ ఫామ్ లిమిటెడ్‌లో హనుమంతరావు, హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు భాగస్వాములని తెలిపారు. సత్యం రామలింగరాజు ఆస్తులను కేటీఆర్ తీసుకున్నారన్న సీఎం హైకోర్టులో వివాదంలో ఉన్న సత్యం రామలింగరాజు భూమి కేటీఆర్‌కు బదిలీ అయ్యిందని తెలిపారు. జన్వాడలో సర్వే నం.311లో ఇన్‌కంటాక్స్ సీజ్ చేసిన భూమి కేటీఆర్‌కు బదిలీ అయ్యిందని అన్నారు. ఐటీ అటాచ్ చేసిన భూమి శతభిష కంపెనీ నుంచి బదిలీ అయ్యిందని, 2015లోకి ఆచంట మల్లన్న చేతుల మీదుగా కేటీఆర్‌కు బదిలీ అయ్యిందని, శతభిష ఆగ్రో ప్రైవేటు లిమిటెడ్ అనేది సత్యం రామలింగరాజుకు సంబంధించిందని, 2019లో ధరణి కాంట్రాక్టు కట్టబెడితే జన్వాడ భూములు బదిలీ అయ్యాయని పేర్కొన్నారు.

### కేసీఆర్ విచారణకు అడుగుతారా?

జగదీశ్‌రెడ్డి 50 ఎకరాల ఫామ్‌హౌస్‌లో 11.5 ఎకరాల ఇనాం భూమి ఎలా వచ్చిందని నిలదీశారు. పైలట్ రోహిత్‌రెడ్డి అజీజ్‌నగర్‌లో అసైన్డ్ భూమిలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి , సుధీర్‌రెడ్డి 650 ఎకరాల ప్రభుత్వ భూమి కొనుగోలు చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి సొంతూరు తిమ్మాపూర్‌లో 77 ఎకరాల భూదాన్ భూమి ప్రైవేటుపరమైందని, దామోదర్‌రావుకు గోల్డ్‌స్టోన్ ప్రసాద్ బెంజి కారు ఇచ్చారని తెలిపారు. దామోదర్‌రావుకు బెంజికారు ఎందుకు ఇచ్చారో కేసీఆర్ విచారణకు అడుగుతారా? ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్కం కొమురయ్య 10 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేశారని ఆరోపించారు.

# పాలిటిక్స్ లోకి హైడ్రా రంగనాథ్.. పోటీ అక్కడి నుంచే..

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో చెరువులు.. కుంటలు.. నాలాల ఆక్రమణ లేకుండా హైడ్రా అనే వ్యవస్థను తెరమీదకు తీసుకొచ్చారు. దీనికి కమిషనర్ గా సీనియర్ ఐపీఎస్ అధికారి రంగనాథ్ ను నియమించారు.రంగనాథ్ కు ముక్కుసూటీగా పని చేస్తారు అనే పేరు ఉంది. పైగా ఆయన గతంలో తెలంగాణలో అనేక ప్రాంతాలలో పోలీసు ఉన్నతాధికారిగా పని చేశారు. అనేక కీలకమైన కేసులను సాల్వ్ చేశారు. భూ అక్రమలకు పాల్పడే వ్యక్తుల గుండెల్లో నిద్రపోయారు. అంతటి కేసీఆర్ కూడా వరంగల్ లాంటి నగరానికి కమిషనర్ పోలీస్ గా రంగనాథ్ ను నియమించారు.రంగనాథ్ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానస పుత్రిక హైడ్రాకు కమిషనర్ గా వ్యవహరిస్తున్నారు. అనేక చెరువులను రక్షించారు. కుంటలను బాగు చేశారు. నాలాలను పరిరక్షించారు. ఒక ముక్కలో చెప్పాలంటే విప్లవాత్మక విధానాలకు శ్రీకారం చుడుతున్నారు. కోర్టుల ద్వారా కొంతమంది వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నప్పటికీ.. రంగనాథ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి బలమైన సపోర్టు లభిస్తుంది. ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు సవాల్ చేస్తూ మళ్ళీ ప్రభుత్వం హైకోర్టులో వేరే బెంచ్ ను ఆశ్రయించడంతో రంగనాథ్ మీద వచ్చిన వ్యతిరేకత ఒక్కసారిగా పత్తా లేకుండా పోయింది.రంగనాథ్ గురించి ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఒకటి చర్చకు దారి తీస్తోంది. హైదరాబాద్ నగరంలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనానికి




రంగనాథ్ హాజరయ్యారు. ఈ సమయంలో కూటమిలో ఉన్న నాయకులు మొత్తం హాజరు కావడం విశేషం. ఎంపీలు సానా సతీష్.. లక్ష్మణ్.. ఇంకా మున్నూరు కాపు సామాజిక వర్గంలో కీరకమైన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వంటి వారి హాజరయ్యారు. దానికి రంగనాథ కూడా హాజరయ్యారు. వాస్తవానికి కుల సంఘాల సమావేశాలకు.. ఇతర భేటీలకు రంగనాథ్ హాజరవుతూనే ఉంటారు. ఈ విషయంలో ఆయన మీద విమర్శలు ఉన్నప్పటికీ పట్టించుకోరు. అయితే కూటమిలో ఉన్న ఎంపీలు. ఇతర నాయకులు హాజరైన నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో రంగనాథ్ ఎంపీగా పోటీ చేస్తారని తెలుస్తోంది.ఏపీలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఆయన బరిలో ఉంటారని ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి పోలీసు అధికారులు రాజకీయ నాయకులుగా మారిన ఉదాహ రణలు అనేక ఉన్నాయి. దీనికి రంగనాథ్ మినహాయింపు కాదు. పైగా రంగనాథ్ కు కూడా పొలిటికల్ లక్ష్యాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ ప్రకారం చేసుకుంటే వచ్చే ఎన్నికల్లో కూటమి లో ఉన్న ఏదో ఒక పార్టీ నుంచి ఆయన పోటీ చేసే అవకాశం ఉంది. గతంలో ఆయన పవన్ కళ్యాణ్ ను కలిశారు. చిరంజీవి కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా ముద్రపడ్డారు. ఈ నేపథ్యంలో జనసేనలో చేరి.. ఎంపీగా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి తెలుస్తోంది. అయితే ఇది ప్రచారమేనా.. ఊహాగానామా అనేది త్వరలోనే తేలనుంది.

## సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు అంగీకారం

-మొదటిపేజీ తరువాయి

మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా మూసీ, ఈసీ నదుల సంగమ స్థలమైన గాంధీ సరోవరం వరకు పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నదీతీర అభివృద్ధితో పాటు నైట్ ఎకానమీ వ్యవస్థను ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని పూర్తిస్థాయి నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కూడా వారితో సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

### గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

హైదరాబాద్ నగరాన్ని కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్?రెడ్డి సింగపూర్ ప్రతినిధులతో వివరించారు. హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటి, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విద్యాసంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయని వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక సేవలు అందించడం, పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి కోరగా సింగపూర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో రాబోయే డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో ప్రభుత్వం నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు సింగపూర్ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థుల మృత్యువాత

సంగారెడ్డి జిల్లాలో వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. పటాన్‌చెరు ఠాణా పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో వినాయక నిమజ్జనానికి వెళ్లిన ఆరుగురు విద్యార్థులు మృత్యువాత పడ్డారు. గ్రామంలోని గణేశ్ విగ్రహం నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లిన వారిలో ఆరుగురు ప్రమాదవశాత్తూ నేరేడు చెరువులో పడి మృతి చెందారు. చెరువులోంచి ఆరుగురు విద్యార్థులను స్థానికులు బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. కాగా మృతులను శిరీష ఛారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులుగా గుర్తించినట్లుగా సమాచారం.

మృతులు : నరసింహ రాజు, బీటెక్ సుమంత్ రెడ్డి, డిప్లొమా ఉదయ్ కిరణ్, డిప్లొమాతేజ, డిప్లొమా గణేశ్ సిద్దార్థ్, పదో తరగతి

### ఘటనపై గవర్నర్, సీఎం దిగ్రాంతి

గణేశ్ నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్‌శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గణేశ్ నిమజ్జనాల సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని గవర్నర్? సూచించారు. మృతుల కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యాలయం సామాజిక మాధ్యమం ఎక్స్?లో ట్వీట్ చేసింది.

### ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది

నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థుల మృతిచెందిన ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి పొన్నం తెలియజేశారు. నిమజ్జనాల ప్రాంతాల్లో అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. పిల్లలు, విద్యార్థులు నీటిలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. లోతైన ప్రాంతాలను గుర్తించి ప్రజలు అక్కడికి వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.

## భూభారతి కాదు.. భూహారితి

-మొదటిపేజీ తరువాయి

రాస్తానన్నారు. భూభారతిలో 9, 200 మంది భూములు మరొకరికి మారాయని ఆరోపించారు హరీష్, భూభారతి స్కామ్ మీద సిట్టింగ్ జడ్జితో విచారణ ఎందుకు జరిపించరు? అని ప్రశ్నించిన హరీష్,, భూభారతి కాదు.. భూహారితి అంటూ ఎద్దేవా చేశారు.

## 22న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్

హైదరాబాద్ : ఏపీలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత ప్రక్రియ స్పీడందుకుంది. 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాను రూపొందించి, ప్రచురణ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను సెప్టెంబర్ 22న ప్రకటించాలని నిర్ణయించారు. ఈ ఏడాది జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా ఈ లిస్టను రూపొందించాలని సూచించారు. మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి చేయనున్నారు. దీంతో అక్కడ సెప్టెంబర్ 3 నాటికే ఓటర్ల లిస్ట్ ప్రచురణ పూర్తి చేయనున్నారు. రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డిలిమిటేషన్ పూర్తైన 58 చోట్ల సెప్టెంబరు 3నే ఓటర్ల జాబితాలను ప్రకటించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబరు 14 నుంచి 17 మధ్య పూర్తి చేయనున్నారు. దీంతో ఆయా చోట్ల ఓటర్ల లిస్టుల ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ సెప్టెంబరు 13న ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాసింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎస్ఈసీ.. సెప్టెంబరు 22న ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఓటర్ల లిస్టుల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ రెడీ అవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమం అవ్వనుంది. కార్పొరేషన్ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ స్పీడందుకోవడంతో ఇప్పటికే రాజకీయ పార్టీల్లో ఆసక్తి నెలకొంది. పురపాలక ఎన్నికలకు అవసరమైన పాలనా, ఎన్నికలపర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసేందుకు ఎస్ఈసీ చర్యలు ప్రారంభించింది. ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలపై ఎన్నికల సంఘం దృష్టి సారించనుంది. 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాల్లో ఓటర్ల జాబితాల తయారీకి సంబంధించి తాజా నోటిఫికేషన్ల జారీతో పురపాలక ఎన్నికల ప్రక్రియకు ముందడుగు పడింది. ఈ నెల 22న వార్డుల వారీగా లిస్టులు ప్రచురించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల కార్యక్రమాలు ఊపందుకోనున్నాయి.

## 22ఏపై డైరక్ట్ ఫైట్..

హైదరాబాద్ : శాసనమండలి సమావేశాలు నిరవధికంగా వాయిదా పడినప్పటికీ.. శాసనసభను మాత్రం పొడిగించి, రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ అంశంపై స్వల్పకాలిక చర్చను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడం వెనుక కాంగ్రెస్ పక్కా రాజకీయ, వ్యూహాత్మక లెక్కలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. సాధారణంగా ఒక సెషన్ ముగింపు దశకు చేరినప్పుడు ఉభయ సభలూ ఒకేసారి నిరవధికంగా వాయిదా పడటం ఆనవాయితీ. కానీ, అసెంబ్లీని ప్రత్యేకంగా కొనసాగించడం ద్వారా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ వివాదాలు, ధరణి చుట్టూ గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన చీకటి ఒప్పందాలను అసెంబ్లీ రికార్డుల్లో అధికారికంగా నమోదు చేయించేందుకు ఒక భారీ రాజకీయ వేదికను సిద్ధం చేసుకుందని భావిస్తున్నారు.ఈ చర్చ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు విధాలుగా కలిసివచ్చే అస్త్రం. మొదటిది.. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు సస్పెన్షన్‌కు గురికావడంతో, సభలో ప్రభుత్వ దూకుడును అడ్డుకునే లేదా ప్రతిపక్ష వాణిని బలంగా వినిపించే ప్రధాన ప్రతిపక్ష గొంతు లేకుండా పోయింది. స్పీకర్ వివాదం, అరెస్టులతో వచ్చిన రాజకీయ రగడను పక్కకునెట్టి.. ప్రజలతో నేరుగా ముడిపడి ఉన్న భూ సమస్యల వైపు ప్రజా దృష్టిని మళ్లించేందుకు ఇది అద్భుతమైన అవకాశం.

## భట్టి విక్రమార్క కృషి తో మత్తేపల్లిలో 36 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మత్తేపల్లి గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి ?36 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లిఅంబటి వెంకటేశ్వరరావు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లికన్నెబోయిన గోపి యాదవ్ తో కలిసి మత్తేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీ ప్రజలు మాట్లాడుతూ తమ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, సహకరించిన శ్రీమతి నందిని భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ రహదారి నిర్మాణంతో ఎస్సీ కాలనీ ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ , కొప్పుల గోవిందరావు కూరపాటి కిషోర్ , జోనల్ ఇన్‌చార్జులు బందెల నాగార్జున గారు, ఓర్సు వీరభద్రం ,కంచం కోటేశ్వరరావు , నర్సింశెట్టి శ్రీనివాసరావు , గ్రామ ఉపసర్పంచ్ పగడాల పుల్లమ్మ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 15 మంది సర్పంచుల సంపూర్ణ మద్దతు,

**చేగుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా సండ్రుగు స్రవంతి సతీష్ నియకం**



**సెప్టెంబర్ 15 (సీ కే న్యూస్ చేగుంట :** చేగుంట మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుల ఎన్నికలకు సంబంధించిన మీడియా సమావేశంలో చేగుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చేగుంట సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్‌కు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షురాలిగా బోనాల గ్రామ సర్పంచ్ గుర్జాకుంట సుకన్య నాగులుకు చేగుంట మండలంలోని 15 మంది సర్పంచులు సంపూర్ణ మద్దతు వారికి తెలిపారు, మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం (ప్రెస్ మీట్) ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ. ఇటీవల కొందరు కావాలని రాజకీయ లబ్దికోసం సృష్టిస్తున్న అనవసర అపోహలు,తప్పుడు ప్రచారాలను చేస్తున్నారు ఎవరూ ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మీడియా ముఖంగా స్పష్టం చేశారు. మండల పరిధిలోని 15 మంది సర్పంచులమంతా ఒకే తాటిపై ఐక్యంగా ఉన్నామని తెలుపుతూ రాబోయే ఐదేళ్ల కాలం పాటు సండ్రుగు స్రవంతి సతీష్, గుర్జాకుంట సుకన్య నాగులు నేతృత్వంలో కలిసికట్టుగా అన్ని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని సర్పంచులు తేల్చేసి చెప్పారు.ద

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- కేశంపేట మండల ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని: పసుల నర్సింహా యాదవ్ విజ్ఞప్తి



**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 16:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించాలని షాద్‌నగర్ తాలూకా ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నర్సింహ యాదవ్ కోరారు.రేపు నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కేశంపేట మండలం ఎమ్మార్వో,ఎండిఓ, తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వారి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.
ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని పసుల నర్సింహ యాదవ్ కోరారు.

# పనితీరుపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు






- ఎమ్మెల్యే హెచ్చరిక
- చేగుంట మండలంలో సర్పంచులతో సమావేశం

**సెప్టెంబర్ 16 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ ల ముఖ్య సమావేశం బుధవారం నిర్వహించిన రెండో సర్వసభ్య సాధారణ సమావేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మూడు నెలలకోసారి జరిగే ఇంతటి కీలక సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
?విద్యా వ్యవస్థపై సమీక్షిస్తూ ఇన్‌చార్జ్ ఎంఈవో నీరజను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనపై నమ్మకం లేకే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపడం లేదని, విద్యార్థుల నమోదు పెరిగేలా విద్యా ప్రమాణాలను ఎందుకు మెరుగుపరచడం లేదని ప్రశ్నించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పౌష్టికాహార పంపిణీపై జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూవో) హేమ భార్గవితో కలిసి ఆరా తీశారు. గృహనిర్మాణ శాఖ సమీక్షలో భాగంగా మండలంలో మంజూరైన 104 ఇళ్లలో ఇప్పటికే 50 నిర్మాణాలు పూర్తయ్యాయని అధికారులు తెలపగా, మిగిలిన ఇళ్లను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సర్పంచ్ లేదా ఉప సర్పంచ్‌ల ప్రమేయం, సహకారం లేకుండా ఏ శాఖ పనులూ ముందుకు సాగవని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక సర్పంచ్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని హౌసింగ్ సహా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ పరిధిలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, వర్షాల వల్ల విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదకర స్తంభాలు, వేలాడే తీగలను సరిచేయాలని స్పష్టం చేశారు. అలాగే వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా దోమలు, ఈగల నివారణకు చర్యలు చేపట్టాలని, గ్రామాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తేవాలని సర్పంచ్‌లకు సూచించారు (పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సౌజన్య డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు).
?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ యువత, రైతాంగం ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు, సరికొత్త వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం పట్టణాల్లో క్లౌడ్ కిచెన్‌ల ద్వారా సరికొత్త అవకాశాలు వస్తున్నాయని, పల్లెల నుంచి వంట నిపుణులు వెళ్లి నెలకు రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకు సంపాదిస్తున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో స్వచ్ఛమైన పాలకు విపరీతమైన డిమాండ్ ఉన్నందున పాల ఉత్పత్తితో పాటు బయోగ్యాస్, ఇథనాల్ తయారీపై దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్తులో మొక్కజొన్న అతిపెద్ద కమర్షియల్ పంటగా మారుతుందని, దాని వ్యర్థాల నుంచి బయో-ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ పేపర్లు, బాటిళ్లు, సాసర్లు, ప్లేట్లతో పాటు భారీగా ఇథనాల్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. రేపటి రోజుల్లో జనరేటర్లు నడవడానికి సైతం డీజిల్‌కు బదులుగా ఇథనాల్ ఆధారిత ఇంధనమే కీలకం కానుందని, ప్రకృతి వనరులు, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకుంటే రోగాల ముప్పు లేకుండా జీవించవచ్చని, మరో ఐదేళ్లలో ప్రపంచ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, ఎస్సై చైతన్యకుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జీ ఎన్ ఆర్ ఫుట్‌వేర్ నూతన షాప్ ప్రారంభం...

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16,** భద్రాచలం ఆంధ్రా బ్యాంక్ రోడ్డులో మెన్స్ క్లబ్ ఫ్యాషన్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జీఎన్ఆర్ ఫుట్‌వేర్ షాప్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా రావు, కుంజా సంతోష్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ స్థానికంగా చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి, యువ వ్యాపారవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక వ్యాపారాల అభివృద్ధికి ప్రజల సహకారం, ప్రోత్సాహం ఎంతో అవసరమని పేర్కొన్నారు.
జీఎన్ఆర్ ఫుట్‌వేర్ నిర్వాహకులు గన్నవరపు ముత్యాలరావు శ్రీమతి మౌనిక చిన్న స్థాయి నుంచి వ్యాపారాన్ని ప్రారంభించి క్రమంగా అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆయన వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఇర్పా అనసూయ, సున్నం భూలక్ష్మి, కేతవరపు



రామకృష్ణ,భూక్య సాయి కౌశిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీజేఏ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎండి రషీద్- ప్రధాన కార్యదర్శిగా ఎం.చిన్ని

**సి కె న్యూస్ ప్రతినిది:** టీజేఏ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎండి రషీద్, ప్రధాన కార్యదర్శిగా ఎం చిన్ని ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రసీదుకు శాలువతో సన్మానం చేసి స్వీట్లు తినిపించిన టీజేఏ జిల్లా నాయకులు . జి నాగ స్వామి జిల్లా అధ్యక్షులు,కే మణికుమార్ జిల్లా గౌరవ అధ్యక్షులు,ఎస్కే ఖాసిం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,జిల్లా నాయకులు వాసం రాజేంద్రప్రసాద్, నల్లమోతు శ్రీనివాస రావు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు






**సీకే న్యూస్: శేరిలింగంపల్లి ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో
హఫీస్ పెట్ మదీనాగూడ ఉమ్మడి డివిజన్ మీటింగ్ గౌరవ మాజీ డివిజన్ గౌరవాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ గారి స్వగృహంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి హఫీస్ పేట్ డివిజన్ ముఖ్య నాయకులు హాజరై ఇటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఎవరికైతే ఓటు రాలేదు అని నోటీసు వచ్చిందో ప్రతి ఒక్కరిని కలిసి ఓటు చేర్చుకునే విధంగా చూసేందుకు ఈ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది ప్రతి ఒక్కరూ తమ తమ కాలనీలలో తిరిగి దీూా లను అనుసంధానం చేసుకొని నోటీసు వచ్చిన వారితో ఓటు చేర్పించే విధంగా చూస్తామని తెలియపరచిన ఇట్టి కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్ ,మిద్దెల మల్లారెడ్డి ,తిరుపతి రెడ్డి ,శేఖర్ గౌడ్ ,సంగారెడ్డి ,జనార్ధన్ గౌడ్, మేరాజ్ ,జాన్సన్ ,సాబీర్ , దీూాం రాజు ,సీతారామ్ ,రాజు ,సునీల్ రెడ్డి పాల్గొన్నారు

## పోషకాహారంతో ఆరోగ్యకరమైన జీవనం

- చింతకాని అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు
- ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: గర్భిణీలు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార పదార్థాలతో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. తొమ్మిదో జాతీయ పోషణ మహోత్సవంలో భాగంగా చింతకాని-2, చింతకాని-3, నరసింహాపురం అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి చింతకాని గ్రామ సర్పంచ్ మనోహర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ టీచర్లు స్వయంగా తయారు చేసిన టి హెచ్ ఆర్ వంటకాలను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేసుకోవాలని సూచించారు.
అనంతరం ఐసీడీఎస్ చింతకాని సెక్టార్ సూపర్‌వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ..లి గర్భిణీలు, బాలింతలు, తల్లులు, ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు పిల్లల సంరక్షకులకు ఇంటికి అందించే టి హెచ్ ఆర్ పోషకాహార పదార్థాలతో రుచికరమైన వంటకాలను తయారు చేసుకునే విధానం, వాటి వినియోగంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.
అంగన్వాడీ టీచర్స్ భద్ర, బేబీ, అనూష, పద్మావతి ఆధ్వర్యంలో టి హెచ్ ఆర్ వంటకాల ప్రచారం, ప్రదర్శన, పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం సీత, వార్డు సభ్యులు బాబురావు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి శ్రీకారం

### శుభముహూర్తంలో ప్రారంభమైన నిర్మాణ పనులు.. ప్రత్యేక పూజలు

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ** ఏన్కూరు సెప్టెంబర్ 16 2026: ఏన్కూరు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయ నిర్మాణ పనులు బుధవారం శుభముహూర్తంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగింది. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులు కొనసాగాలని భక్తులు ఆకాంక్షించారు.
శ్రీ కోదండ రామాలయం నిర్మాణం పూర్తయితే ఏన్కూరు మండల ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులకు కూడా ఇది ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుంది. ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతలు సహకరించి తమ వంతు తోడ్పాటు అందించాలని కమిటీ సభ్యులు కోరారు.
ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ప్రత్యేక తనిఖీ బృందం సమావేశం



**మధిర సెప్టెంబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర ప్రాంతీయ ఉప సంచాలకులు మార్కెటింగ్, వరంగల్ వారి ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో మార్కెట్ యార్డులు, కోల్డ్ స్టోరేజీలు మరియు చెక్‌పోస్టుల ద్వారా రవాణా అయ్యే వివిధ రకాల సరుకుల వ్యాపార కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ బృందం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర చైర్మన్ శ్రీ బండారు నరసింహారావు మరియు ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీ రత్నం సంతోష్ కుమార్ సమక్షంలో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కోల్డ్ స్టోరేజీ యజమానులు మరియు మిర్చి వ్యాపారులతో మార్కెట్ నిబంధనలు, మార్కెట్ ఫీజు చెల్లింపు మరియు ట్రేడింగ్ లైసెన్సుల ప్రాముఖ్యతపై చర్చించారు. మార్కెట్ కమిటీ పరిధిలో మిర్చి వ్యాపారం నిర్వహించే ప్రతి వ్యాపారి మరియు కోల్డ్ స్టోరేజీ యజమాని నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొందాలని లిచైర్మన్ శ్రీ బండారు నరసింహారావు సూచించారు.

ట్రేడింగ్ లైసెన్సులు పొందడం ద్వారా వ్యాపార కార్యకలాపాలను చట్టబద్ధంగా నిర్వహించడంతో పాటు, మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంపొందించేందుకు మరియు మార్కెట్ ఫీజు లీకేజీని అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మిర్చి వ్యాపారులు మరియు కోల్డ్ స్టోరేజీ యజమానులు ట్రేడింగ్ లైసెన్సులు తీసుకోవడానికి అంగీకరించారు.

ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీ రత్నం సంతోష్ కుమార్ , ప్రత్యేక తనిఖీ బృందం సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర సిబ్బంది, మిర్చి వ్యాపారులు మరియు కోల్డ్ స్టోరేజీ యజమానులు పాల్గొన్నారు.

## పంతంగి నాగయ్యను పరామర్శించిన బి ఆర్ఎస్ మధుర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు





**మధిర సెప్టెంబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర మాజీ వార్డు సభ్యులు పంతంగి నాగయ్య గారికి ఇటీ మధ్య కాలంలో ప్రమాదము సంభవించగా వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు బిఆర్ఎస్ మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు చీదిరాళ్ల రాంబాబు కృష్ణ నాయక్ తదితరులు పరామర్శించినారు.ది

## మానవత్వానికి నిదర్శనం - హర్ష కేతన్ ఫౌండేషన్ మధిర టౌన్ ఎస్ఐ నబిత ప్రారంభించారు




**మధిర సెప్టెంబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర లో సమాజ సేవే లక్ష్యంగా హర్ష కేతన్ ఫౌండేషన్ ను మధిరలో ఘనంగా ప్రారంభించారు. మధిర టౌన్ ఎస్ఐ నవిత ముఖ్య అతిథిగా హాజరై ఫౌండేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవిత మాట్లాడుతూ.. హర్ష కేతన్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు విద్య, నిరుపేదలకు అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. సమాజంలో అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు.

ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ద్వారా పేదలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు పుస్తకాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఐ నవిత తమ ఫౌండేషన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లంకా కొండయ్య , సర్పంచ్ సిద్ధి పోగు ప్రసాద్ పుతుంపాక కృష్ణ ప్రసాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు దాస్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కాపాడాలి.. మతతత్వ ప్రచారాలను తిప్పికొట్టాలి




- **సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహదినమే.**
- **తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కాపాడుకుందాం! మతతత్వ పార్టీల విష ప్రచారాలను తిప్పి కొడదాం.**
- **పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ**

**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 16:** సెప్టెంబర్ 17ను తెలంగాణకు విమోచన దినోత్సవం అని, భారత్‌లో విలీనమైన రోజని, తెలంగాణ ప్రజలకు విద్రోహం జరిగిన రోజు అని చర్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. చరిత్రలో పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి, ప్రాణాలర్పించిన కమ్యూనిస్టుల పాత్రను కనుమరుగుచేసే కుట్రలు జరుగుతునేఉన్నాయి. వాస్తవ చరిత్రను వక్రీకరించి, వక్రభాష్యాలు చెప్పి నేటి తరం తెలంగాణ ప్రజల మనసులను కలుషితం చేస్తున్నాయి.

ప్రజలు తమ గత చరిత్రను సరైన విధంగా తెలుసుకున్నప్పుడు, వర్తమానంలో ఏం చేయాలో భవిష్యత్తును ఎలా నిర్మించుకోవాలో నిర్ణయించుకుంటారు. కానీ నేడు 1948 సెప్టెంబర్ 17 కేంద్రంగా ప్రజలు ఏ చరిత్రను సృష్టించుకున్నారో, ఏ పోరాటాలను నిర్మించుకొని భవిష్యత్తును కలలుగన్నారో అది ఉన్నది ఉన్నట్టుగా నేడు పాలకులు, పాలకవర్గ పార్టీలు చెప్పడం లేదు. ప్రజల వీరోచిత పోరాటాల చరిత్ర కూడా ప్రచారంలో ఉండాలి. లేదంటే పాలకవర్గాలు చెప్పే తప్పుడు చరిత్రనే అసలైన చరిత్రగా మిగిలిపోతుంది. అదే నిజమని నమ్మే ప్రమాదం ఉంటుంది. కొందరు విలీనం అని, మరికొందరు విమోచనమని, ఇంకొందరు స్వాతంత్రం అని, తమ స్వార్థ రాజకీయ కార్యాచరణను మొదలుపెట్టారు. వారి వారి స్వలాభం కోసం ప్రజల చరిత్రను మభ్య పెట్టే పనిలో ఉన్నాయి. ఒకడు ఈ పోరాటాన్ని హిందూ ముస్లిం మతాల గొడవులుగా మనల్ని విభజించే కుట్ర , అందులో భాగమే రజాకార్ ఫైల్స్ సినిమా, సరిగ్గా ఇక్కడే మనం మన గత చరిత్రను అర్థం చేసుకోవాలి. ఒక మత విముక్తి దినోత్సవంగా మార్చి ఓట్ల రాజకీయం చేయాలని బీజేపీ చూస్తోంది. ఇప్పుడు దీనిని జాతీయ వాదుల త్యాగాల ఫలితం అని కూని రాగాలు తీస్తుంది. ఈ పోరాటంలో వామపక్షాల పాత్రను తక్కువ చేసి చూపిస్తూ, ఆర్ఎస్ఎస్ (=ూూ) లేదా హిందూ మహాసభల వల్లనే విముక్తి లభించిందనే తరహాలో విష ప్రచారం జరుగుతోంది. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపింది కమ్యూనిస్టులే. ఈ పోరాటంలో 4,000 మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. 3,000 గ్రామాలను విముక్తి చేసి, దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదే. ఆ సమయంలో ఆర్ఎస్ఎస్‌కు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదు. ఈ పోరాటం భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగింది. పోరాటంలో నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులతో కలిసి పోరాడి అమరులైన వారిలో మగ్దూం మొహియుద్దీన్, షోయబుల్లా ఖాన్, బందగీ వంటి అనేక మంది ముస్లిం వీరులు ఉన్నారు. అలాగే నిజాం పక్షాన ఉండి ప్రజలను పీడించిన వారిలో విసునూరు రామచంద్రారెడ్డి వంటి హిందూ భూస్వాములు, దొరలు కూడా ఉన్నారు.ఈ చారిత్రాత్మక దినాన్ని తమ పార్టీ త్యాగాల ఖాతాలో వేసుకునేందుకు రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి.

వాస్తవంగా జరిగింది ఏమిటి? 1948కి ముందు భారతదేశంలో 568 సంస్థానాలు ఉన్నాయి. ఈ అన్ని సంస్థానాల్లో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉంది. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలన అంతమైంది. ఈ 568 సంస్థానాల్లో ఒక నాలుగు తప్ప మిగతావన్నీ యూనియన్ ప్రభుత్వంలో విలీనమయ్యాయి. ఈ నాలుగు సంస్థానాలు నిజాం, జమ్మూకాశ్మీర్, జునాగర్, త్రిపుర, ఇవి నాటి యూనియన్ ప్రభుత్వంలో విలీనం అవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేయలేదు. కానీ నెహ్రూ ప్రభుత్వం వీటిని కలుపుకోవడానికి తీవ్రప్రయత్నం చేసింది. హైదరాబాద్ సంస్థానాన్ని నైజాం పరిపాలించేవాడు. నాటి నిజాం రాష్ట్రంలో 16 జిల్లాలు. ఇది బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు నజరాణాలు, పన్నులు చెల్లిస్తూ వారి తాబేదారులుగా కొనసాగుతూ వచ్చింది. నైజాం పాలనలో హైదరాబాద్ సంస్థాన ప్రజలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొన్నారు. నైజాం రాజు. తెలంగాణ ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకోవడం, అధిక పన్నులను గుంజడం, హత్యలు, అత్యాచారాలు చేయడం, స్త్రీలను నగ్నంగా బతుకమ్మ ఆడించడం చేశాడు. శారీరకంగా, మానసికంగా, భౌతికంగా దాడి చేయడం, నిత్యం జరుగుతూ ఉండేవి. ప్రజలను పీడించడం కోసం నైజాం రాజు తన సంస్థానం అంతటా జాగీర్దారులను, జమీందారులను, భూస్వాములను, దేశముఖ్‌లను, దొరలను తన తాబేదారులుగా నియమించుకున్నాడు. నైజాం నవాబు రజాకారులతో ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పరచుకొని ప్రజలపై నిత్యం దాడులు చేస్తుండేవాడు. వీరు హిందూ, ముస్లింతోపాటు అన్ని మతాలలోని ఉన్నత వర్గాలకు, దోపిడి వర్గాలకు రక్షణ కవచంగానూ, అన్ని మతాలలోని పేద ప్రజలను హింసించే వారిగా దోపిడీ చేసేవారిగానూ ఉండేవారు. వీరి దోపిడీని వ్యతిరేకించే వారి ఊర్లను రాత్రికి రాత్రి తగలబెట్టడం ప్రజల ధన, మాన ప్రాణాలను దోచేయడం నిత్యం జరుగుతూ ఉండేది.దీనికి వ్యతిరేకంగా ప్రజలు ప్రారంభంలో ఆంధ్ర జన సంఘం పేరిట పోరాడారు. అది 1930 నాడు వచ్చేసరికి ఆంధ్ర మహాసభ పేరుతో ఉద్యమించారు. ఈ ఆంధ్ర మహాసభనే తర్వాత కాలంలో కమ్యూనిస్టు పార్టీగా అవతరించింది. వెట్టి చాకిరి, అధిక శిస్తు వసూళ్లకు వ్యతిరేకంగా దున్నేవాడిదే భూమి నినాదంగా ఆంధ్ర మహాసభ పని చేసింది. అది 1946కు వచ్చేనాటికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంగా మారింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రపంచ చరిత్రలోనే గొప్ప ప్రాముఖ్యత ఉంది. భూమి తల్లి ఒడిలో తమ చెమటను చిందించి పసిడి సిరులను పండించే మట్టి మనుషుల చేత బందూక్ పట్టించింది. దొరలు, భూస్వాములపై యుద్ధాన్ని ప్రకటించింది. ఈ పోరాటంలో వేలాది మంది యోధులు తమ జీవితాలను అర్పించారు. షేక్ బందగి, దొడ్డి కొమరయ్య, షోయబుల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు నాటి పోరాటంలో తమ ప్రాణాలను అర్పించారు. విసునూరు రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా చాకలి అయిలమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం జరిగింది. తెలంగాణలోని నల్గొండ జిల్లాలో మొదలైన ఈ పోరాటం మొత్తం నైజాం రాజ్యం అంతట విస్తరించింది. ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూములను ప్రజలు సొంతం చేసుకున్నారు. 3000 గ్రామాల్లో నైజాం అధికారానికి దీటుగా ప్రజారాజ్యాలను నెలకొల్పుకున్నారు. దొరలు, భూస్వాములు, జాగిర్దారుల చేతుల్లో ఉన్న భూమి అంతా వాటి కమ్యూనిస్టు పార్టీ గ్రామ సభలు నిర్వహించి భూమిలేని ప్రజలకు పంచి పెట్టింది.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా నైజాం రాజు తన పాలన కొనసాగించలేకపోయాడు. నైజాం రాజు అన్ని రకాలుగా బలహీనమైపోయాడు. కమ్యూనిస్టులు పూర్తిగా తమ అధీనంలోకి తెలంగాణాను తీసుకునే సమయం. ఈ పోరాటం దేశవ్యాప్తంగా అంటుకొని ఎక్కడ ప్రజలు భూస్వాములు మీద తిరగబడతారో అని అలోచించిన నాటి ప్రభుత్వం 'ఆపరేషన్ పోలో' పేరుతో నిజాం నవాబు సహకారంతో దండయాత్ర చేసింది. వాస్తవానికి నిజాం నవాబు అప్పటికే జరిగిన ప్రజా – పోరాటాల వల్ల బలహీనమైన కారణంగా నాటి నెహ్రూ పటేల్ సైన్యాలు చేసిన ఒక్కరోజులోనే లొంగిపోయాడు. భారత సైన్యం నిజాం నవాబు లక్ష్యంగా దండయాత్ర చేస్తే తాను లొంగిపోయిన తర్వాత కూడా సైన్యం దురాక్రమణ కొనసాగింది. దాదాపు 600 రోజులు వీరు తెలంగాణలోని ప్రతి పల్లెలో దురాక్రమణలను కొనసాగిస్తూ అరాచకం సృష్టించారు. ప్రజలను, విప్లవకారులను అనేక మందిని చెట్లకు కట్టేసి పిట్టల్ని కాల్చి చంపినట్టు చంపారు. అంతేకాదు నిజాం నవాబుకు 'రాజ్ ప్రముఖ్' అనే బిరుదు ఇచ్చి కోటిన్నర రూపాయలను నజరానాగా ఇచ్చింది. ప్రజలను చిత్రహింసలు పెట్టిన ఖాసీం రజ్వీ పాకిస్తాన్ పారిపోవడానికి సహకరించారు. ఇదంతా నెహ్రూ నైజాం నవాబ్ కుమ్మక్కులో భాగంగా జరిగిన తతంగం. నెహ్రూ పటేల్ సైన్యాలు ఆ తరువాత కమ్యూనిస్టుల కేంద్రంగా దాడులు చేసింది. అనేకమంది ప్రజలను ఊచకోత కోశారు. 4000 మంది కమ్యూనిస్టు విప్లవకారులను చంపివేశారు. కమ్యూనిస్టులు పంచి పెట్టిన భూమిని తిరిగి భూస్వాములకు అప్పుచెప్పారు.( ఇప్పుడు ఆ భూస్వాములే నేడు రాజకీయ నాయకులైనారు. సినీ నిర్మాతలైనారు. బడా వ్యాపార వెయ్యాలైనారు. ఆ భూస్వాములే చరిత్రను వక్రీకరిస్తున్నారు.) అలాంటప్పుడు ఇది ఏ రకంగా విలీనం, విమోచనం, స్వతంత్రం అవుతుంది.ప్రధానంగా హిందూ, ముస్లింల మధ్య జరిగిన గొడవగా బీజేపీ దీన్ని సృష్టిస్తోంది. నిజాం నవాబు ముస్లిం అయినా తన కింద పని చేసిన భూస్వాములు, జాగదారులు, దేశ్ ముఖ్‌లు హిందూ మతంలోని ఉన్నత వర్ణాల వారే. వీరిద్దరూ కలిసి అన్ని మతాలలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల మీద దాడులు చేశారు. అలాంటప్పుడు ఇది వీరు చెబుతున్నట్లు విమోచనం ఎలా అవుతుంది? నిజాం నవాబు 1947 కన్నా ముందే సామంత రాజుగా, బ్రిటిష్ పాలకవర్గాలకు తాబేదారుగా పనిచేస్తున్నాడు. అలాంటప్పుడు దీనిని విలీనం, స్వతంత్రం అనలేము. దీనికి సంబంధించి బీజేపీది మతోన్మాదాన్ని రెచ్చగొట్టే వైఖరి కాగా, మిగతా పార్టీలు అవకాశవాదంతో చరిత్రను వక్రీకరిస్తున్నాయి. నాడు మనం సాధించుకున్న హక్కులను, భూములను నిజాం నవాబు బూచిగా చూపెట్టి నెహ్రూ, పటేల్ సైన్యాలు హరించి వేశాయి.. దీనికి వ్యతిరేకంగా నిలబడిన ప్రజలను, కమ్యూనిస్టులను ఊచకోత కోసాయి.నాటి తెలంగాణ సాయుధ పోరాటం అనవాళ్లు తెలంగాణలో ఏ పల్లెకు వెళ్లినా నేటికీ సజీవంగా మనకు సాక్షాత్కారిస్తాయి. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కొనసాగింపు ఇష్టం లేని వాళ్ళు, ప్రజలను మభ్య పెట్టి రకరకాలైన వాదనలను తెరమీదకు తీసుకొస్తున్నారు. చరిత్రను చరిత్రగా ఉంచితేనే మంచిది. ఒకానొక చారిత్రక సందర్భంలో ప్రజలు తమ చరిత్ర గురించి తెలుసుకున్నప్పుడు భవిష్యత్తును ఎలా నిర్మించుకోవాలో వారే నిర్ణయించుకుంటారు. అందుకే ఇంతటి మహోజ్వల చరిత్రకు వక్రభాశ్యాలు చెబుతున్నారు. అయినా అంతిమంగా ప్రజలే చరిత్ర నిర్మాతలు, వారి చరిత్రను వారే నిర్మించుకుంటారు.

విలీనమూ లేదు.. విమోచన అంతకంటే లేదు!1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైనట్లు కనిపించినా, అది అసంపూర్ణమే. నిజాం ప్రభువుకు తగిన గౌరవమే దక్కింది. ఆయనకు ఎలాంటి శిక్షా విధించలేదు. ఆయన అరాచకాలు కూడా కొనసాగాయి. విమోచనం జరిగింది, అనుకుంటే నిజాం ఇక్కడి నుండి పారిపోవాలి లేదంటే అతని అధికారాలు, ఆస్తులు జప్తు చేయబడాలి. చేసిన దుర్మార్గాలకు గాను శిక్ష అనుభవించాలి. కానీ అలాంటివేమి జరగలేదు. భారత ప్రభుత్వానికి నిజాంకు మధ్య యథాస్థితి కొనసాగించే ఒప్పందం మాత్రమే కుదిరింది. సర్ఫేఖాస్ భూములు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. ఏడవ నిజాం నవాబు ప్రజలను పీడించి కూడబెట్టిన బంగారం, నగలు, వజ్రాలు ఇతర దేశాలకు స్వేచ్ఛగా తరలించబడ్డాయి. అంతేకాదు 1850 జనవరి నుండి 1956 అక్టోబర్ వరకు రాజ్ ప్రముఖ్‌గా రాజభవన్‌లోనే ఉండి అధికారం చలాయించారు. ఆపరేషన్ పోలో తర్వాత1971 వరకూ సంవత్సరానికి 50 లక్షలు రాజభరణంగా నిజాంకు చెల్లించారు. వీటికి పన్ను మినహాయింపు ఇచ్చారు. గ్రామాలలో 1948 నాటికి ప్రజల తిరుగుబాటు పెరిగి, కమ్యూనిస్టు పార్టీ బలపడడం భారత ప్రభుత్వం గమనించింది. దీనికి తోడు దున్నే వాడిదే భూమి ప్రాతిపదికగా 10 లక్షల ఎకరాలు ప్రజల స్వాధీనం అయ్యింది. 3000 గ్రామాలలో గ్రామ రాజ్య కమిటీలు ఏర్పడ్డాయి. దీనిని ప్రమాదంగా భావించిన భారత ప్రభుత్వం (నాటి కాంగ్రెస్ పార్టీ) నిజాంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అంతకుమించి విలీనం జరగలేదు. విమోచన అంతకంటే జరగలేదు. అందుకే 1948 సెప్టెంబర్ 17లో జరిగింది విద్రోహమే.

## గురుకుల పాఠశాలను సందర్శించిన మండల ప్రత్యేక అధికారి



**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ**

ఏన్కూరు సెప్టెంబర్ 17 2026: ఏన్కూరు గురుకుల విద్యాలయాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికారి ఎండి ముజాహిద్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, గ్రంథాలయం, డార్మెంటరీ, భోజనశాల, వంట గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ తీరును ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఉపాధ్యాయులు టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) సహాయంతో నిర్వహిస్తున్న బోధనా విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదుపరి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఆయన, వారితో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థుల చదువు, రోజువారీ కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎంఈఓ వాసవి దేవి, ప్రిన్సిపాల్ వేము రాజు, ఏటీపీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ ను జోనల్ మేనేజర్ సందర్శన



సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి: దుర్గం మురళి :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంకును మల్కాజ్‌గిరి జోనల్ మేనేజర్ సాయిప్రసాద్ బుధవారం సందర్శించారు.బ్యాంక్ మేనేజర్ సురేష్‌తో మాట్లాడి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని. ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రుణాలు, రైతులకు క్రాప్ లోన్లు ను తొందరగా అందించాలని తెలిపారు.
ఈ సందర్భంగా ముస్మి రాజేశ్వరి మహిళా సంఘం సభ్యులు బోడ లక్ష్మీపార్వతి, దేవేందర్‌కు ఒష్ట్రవ బైక్ లోన్ మంజూరు చేశారు. అనంతరం బ్యాంకు సిబ్బంది, బ్యాంక్ మిత్రులు జోనల్ మేనేజర్‌ను శాలువాతో సన్మానించారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని తాహాసిల్దార్ కి వినతి పత్రం...



మధిర సెప్టెంబర్ 16సికె న్యూస్)ప్రతినిధి. తెలంగాణ విమోచన దినోత్సవం పైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మధిర మండల మరియు టౌన్ శాఖల ఆధ్వర్యంలో మధిర తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది..
నాటి తెలంగాణ విమోచన కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అంతకుముందు ఉన్న పరిస్థితులు తదుపరి భారతదేశంలో విలీనం కోసం జరిగిన ప్రయత్నాలు అమరుల శాఖ ఫలం వల్ల తెలంగాణకు నైజాం నిరంకశత్వం నుండి విమోచన కలిగిందని కావున ఈ యొక్క ఉత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ పండగగా నిర్వహించాలని కోరడం జరిగింది..కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో భాగమైందని, ఆ చారిత్రక ఘట్టాన్ని “విలీన దినం”, “ప్రజా పాలన దినం” వంటి పేర్లతో పలుచన చేయడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు.
ఓటు బ్యాంకు కోసం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలి
కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నాటి జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను పక్కన పెట్టి సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు
“పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదు. తెలంగాణ ప్రజల రక్తంతో రాసిన విమోచన చరిత్రను ఏ రాజకీయ పార్టీకి నచ్చినట్లు మార్చే హక్కు లేదు” అని అన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17న విమోచన దినంగా అధికారికంగా నిర్వహిస్తామని తెలియజేశారు.
బిజెపి మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్, మండల అధ్యక్షుడు గడ్డం శ్రీహరి చౌదరి, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, పాపట్ల రమేష్, జిల్లా కార్యదర్శి, దోర్నాల రవీంద్ర,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి
గడ్డం భవాని, బొడ్డు మాధవ సాయి తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ మధిర మండల కమిటీ




మధిర సెప్టెంబర్ 16(సికె న్యూస్)ప్రతినిధి.మధిర పాలిటెక్నిక్ విద్యార్థులకు తీవ్రమైన నష్టం కలిగించే జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాలిటెక్నిక్ కళాశాల ఖాజీపురం నుండి ఆదుకోరు రింగ్ రోడ్డు వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్ అనిల్ తేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి చేతులు దులిపేసుకునే కుట్ర చేస్తుందని అన్నారు. శక్తి పథకం తీసుకువచ్చి అందులో పాలిటెక్నిక్ విద్యను కలిపి వేసి ప్రైవేట్ కంపెనీలకు కావాల్సిన వర్కర్స్ ను తయారు చేసుకునే విధంగా పథకాన్ని మార్చి విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా మరింత తీవ్రమైన ఉద్యమాలు నిర్వహిస్తారని హెచ్చరించారు. విద్యార్థులు ఎన్నో ఆశలతో పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ఉన్నత చదువులను అభ్యసించేందుకు ఉన్న అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం తమకు ఉన్న అధికారంతో కాలరాయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు ఈ చర్యలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు పాలిటెక్నిక్ విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న ఆందోళనను ప్రతి ఒక్కరూ మద్దతు తెలియజేయాలని కోరారు జీవో నెంబర్ 97ను వెనుక తీసుకునే అంతవరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోతు బాలాజీ, భూక్యా వీరభద్రం

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ:ఏన్కూరు సెప్టెంబర్ 17 2026: తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోతు బాలాజీ, భూక్యా వీరభద్రం తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.
బుధవారం ఏన్కూర్ ప్రజా సంఘాల కార్యాలయం వద్ద రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఏన్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, భూమి, అటవీ హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు. మహాసభల్లో గిరిజనుల సమస్యలు, హక్కుల పరిరక్షణ, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.
గిరిజనులు, ప్రజా సంఘాల నాయకులు, యువత, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మహాసభలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.
కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కట్రం గంగరాజు, వాంకుడోత్ హతిరామ్ నాయక్, గొర్రె మేకల పెంపకదారుల సంఘం జిల్లా నాయకులు దొంతబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ ఏర్పుల రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికల లెనిన్, ఎట్టి మనీష్, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలపై సర్పంచుల సమరశంఖం

- గ్రామాల్లో సమస్యల చిట్టా అధికారుల ముందుంచిన ప్రజా ప్రతినిధులు
- తాగునీరు పారిశుద్ధ్యం రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలపై ప్రత్యేక దృష్టి





సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సర్పంచులు గళమెత్తారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. చిన్నంబావి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు తమ సమస్యలను వివరించారు. తాగు నీటిపై ఆందోళన వేసవితో సంబంధం లేకుండా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సర్పంచులు అధికారులను కోరారు. పని చేయని నీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

### పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని ప్రజా ప్రతినిధులు కోరారు. పారిశుద్ధ్య లోపాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

### రోడ్లు డ్రైనేజీల సమస్యలు

గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలకు సంబంధించిన సమస్యలను సర్పంచులు సమావేశంలో ప్రస్తావించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట్ల రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

### వీధిదీపాలపై ఫిర్యాదులు

పలు గ్రామాల్లో వీధిదీపాలకు సంబంధించిన సమస్యలను కూడా సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు రాత్రివేళల్లో ఇబ్బందులు లేకుండా పనిచేయని వీధిదీపాలను సరిచేసి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

### అభివృద్ధి పనులపై సమీక్ష

గ్రామాల వారీగా నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే మౌలిక వసతుల పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు కోరారు.

### సమన్వయంతో పరిష్కరిస్తాం

సర్పంచులు ప్రస్తావించిన సమస్యలను అధికారులు పరిశీలించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.
మొత్తంగా గ్రామ సమస్యలపై సర్పంచులు ఒక్కొక్కటిగా గళ మెత్తడంతో సమావేశం సమస్యల పరిష్కారంపై ప్రధానంగా సాగింది. అధికారులు సమస్యలను నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హామీ ఇవ్వడంతో సమావేశం విజయవంతంగా ముగిసింది.

## చిన్నమండవ గ్రామంలో ‘శ్రీ వరసిద్ధి వినాయక పూజలో పాల్గొన్న చింతకాని ఎస్ఐ నరేష్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చిన్నమండవ గ్రామంలోఅసోసియేషన్’ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పీటల మీద కూర్చున్న దంపతులు శ్రీ మరీదు అశోక్ – రమ్య సాయి దంపతులు మరియు శ్రీ మరీదు నరసింహారావు – నాగమణి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా దంపతులు ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమానికి చింతకాని ఎస్ఐ నరేష్ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు.
అనంతరం వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా ఎస్ఐ నరేష్ గారు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి డీజేలు ఉపయోగించకూడదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.
నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ముగిసేలా పోలీసులకు మరియు అసోసియేషన్‌కు గ్రామస్తులు సహకరించాలన్నారు. ముఖ్యంగా నిమజ్జన సమయంలో చిన్న పిల్లలను నీటిలోకి దిగకుండా తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు జాగ్రత్త వహించాలని,
కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు అందరూ ఈ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎస్ఐ గారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు వద్దు, భవిష్యత్తు ముద్దు

**యువత మాదకద్రవ్యాలను నిర్మూలించాలి,**
**చేగుంటలో విస్తృత అవగాహన సదస్సు**
**అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో**
**ముఖ్య అతిథి సర్పంచ్ స్రవంతి సతీష్**



సెప్టెంబర్ 16 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట మండల కేంద్రంలో గాంధీ స్టాచ్ వద్ద బాల్యవివాహాల నిర్మూలన, మత్తుపదార్థాల (డ్రగ్స్) నియంత్రణే ధ్యేయంగా అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ అధ్యక్షతన సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారిక కేంద్రం, మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా, ‘బేటి బచావో – బేటి పడావో’ కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాబృందం ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. బాల్యవివాహాల వల్ల ఆడపిల్లల భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో, వాటిని నిరోధించాల్సిన బాధ్యత సమాజంపై ఎలా ఉందో కళాకారులు పాటలు, నాటికల ద్వారా వివరించారు. అలాగే యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, మత్తులో ప్రమాదాల బారిన పడటం వంటి చర్యలను మానుకోవాలని సూచించారు. సమాజం అంతా ఏకమై డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.
?ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు రేణుక పద్మ శ్రీవాణి సువర్ణ, స్వర్ణలత, సుగుణ తదితరులు గ్రామపంచాయతీ సిబ్బంది, కళాబృందం సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ ను జోనల్ మేనేజర్ సందర్శన



మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంకును మల్కాజ్‌గిరి జోనల్ మేనేజర్ సాయిప్రసాద్ బుధవారం సందర్శించారు.బ్యాంక్ మేనేజర్ సురేష్‌తో మాట్లాడి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని. ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రుణాలు, రైతులకు క్రాప్ లోన్లు ను తొందరగా అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా ముస్మి రాజేశ్వరి మహిళా సంఘం సభ్యులు బోడ లక్ష్మీపార్వతి, దేవేందర్‌కు ఒష్ట్రవ బైక్ లోన్ మంజూరు చేశారు. అనంతరం బ్యాంకు సిబ్బంది, బ్యాంక్ మిత్రులు జోనల్ మేనేజర్‌ను శాలువాతో సన్మానించారు.

## పాతర్ల పాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పాతర్లపాడు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు పకృతి వ్యవసాయంపై ప్రాధాన్యత సాగు విధానాలు నేల ఆరోగ్యం సాగు ఖర్చులు తగ్గించే మార్గాలు ప్రయోజనాలపై అధికారులు వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓ ఓబినబోయిన లక్ష్మి అచ్చయ్య సమన్వయకర్తలు మద్దినేని ప్రణీత బోర శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారుద

## చింతకాని మండలం గాంధీనగర్ లో స్త్రీ శక్తి భవన్ స్లాబ్ నిర్మాణం ప్రారంభం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలోని స్త్రీ శక్తి భవన్ స్లాబ్ నిర్మాణ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ తో కలిసి గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం ప్రారంభించారు .
మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ,మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తుందని ,ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వారు పేర్కొన్నారు. మహిళ సంఘాలు గౌరవంగా తమ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటకు అన్ని గ్రామాలలో స్త్రీ శక్తి భవన్ నిర్మాణాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు వెంకటేశ్వర్లు పెనుగొండ వెంకన్న అధికారులు ఇతరులు పాల్గొన్నారు

# విఘ్నేశ్వరుని దర్శించుకుని,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్

బాసు హనుమంతు నాయుడు

మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్.కేశవ్

ఈరోజు గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు నల్లకుంట కాలనీలో మెకానిక్ మధు బృందం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన విఘ్నేశ్వరుని దర్శించుకొని, కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులను పొంది,గణపతి మండపం దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు....

అనంతరం,కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు...

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా మెకానిక్ మధు బృందం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అని అన్నారు....

వినాయక చవితి పర్వదినం ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించాలని ఆకాంక్షించారు..ప్రజల జీవితాల్లో ఆనందం, శాంతి, అభివృద్ధి వెల్లివిరియాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు..ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు..వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ మట్టి



వినాయకులను ప్రతిష్టించాలి.ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి అని తెలిపారు.విఘ్నేశ్వరుని ఆశీస్సులతో పట్టణ ఒ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,పాడిపంటలతో సుఖ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు....

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,ఎచ్= జగదీష్, గువ్వల గోపాల్,నరసింహులు, మోహన్ యాదవ్,కమ్మరి రాము, రామకృష్ణ,వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్, మెకానిక్ మధు,రామ్మోహన్ యాదవ్, నరేందర్,అంజి,విజయ్, కురవ పాండు,చాకలి రాజు,రఘు, విజయ్, మనోహర్,నరసింహులు,అల్తాఫ్, గోవిందు జహంగీర్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# తిరుమలాపురంలో కొలువుదీరిన సిద్ధి వినాయకుడు మూడవ రోజు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యువశక్తి యువజన సంఘం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సుధాగాని నరేందర్ గౌడ్--పుష్ప దంపతులు వినాయక విగ్రహాన్ని దాతలుగా అందజేశారు.

ఈరోజుఉదయం 10 గంటలకు నిర్వహించిన ప్రారంభ పూజా కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య సిద్ధి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడో రోజు గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి నరసింహారావు దంపతులు ప్లేట్ల మీద కూర్చొని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో తిరుమలాపురం గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని కోరారు. గ్రామ ప్రజలకు, రైతు సోదరులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని, పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు పులిహోర, లడ్డూలు, ఉండ్రాళ్లు, స్వీట్లు, పాయసం, శనగ గుగ్గిళ్లు తదితర ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు, సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

# గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్న



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్

మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్.

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి అందులో భాగంగా లింగంబాగ్ కాలనీలో 'టీం పైసా' కమిటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో శ్రీ బి.యస్.కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం 'టీం పైసా' కమిటీ నిర్వాహకులు కేశవ్ గారికి పూలమొక్కను ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ మున్సిపల్ కౌన్సిలర్లు



సీకే న్యూస్ ప్రతి నిధి గద్వాల్

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బుర్దపేటలోని (ధూం) యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి పూజ కార్యక్రమంలో శ్రీ బి.యస్. కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వినాయకుని నిర్వాహకులు తాయన్న,బాలు,కుమ్మరి వెంకటేష్,రమేష్(టిల్లు) గార్లు కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లకు వినాయకుని ఫోటో ఫ్రేమ్ ను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్ ఎచ్= జగదీష్ మోహన్ యాదవ్ నర్సింహులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తరికిరణ్ మరియు భక్తులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరు షార్ట్‌సర్క్యూట్‌తో చెరుకు తోట దగ్ధం






- కోతకు నెల రోజుల ముందు బుగ్గిపాలైన పంట..
- మంటల్లో మాడిన రైతు ఆశలు
- రహదారి లేక ఫైర్ ఇంజన్ వెనుదిరిగిన వైనం

సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 16: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో చేతికొచ్చిన చెరుకు పంట అగ్నికి ఆహుతైంది. కోతకు మరో నెల రోజులు మాత్రమే ఉన్న సమయంలో సుమారు పది ఎకరాల్లో సాగు చేసిన చెరుకు తోట పూర్తిగా కాలిపోవడంతో కౌలు రైతు తీవ్రంగా నష్టపోయాడు. ఈ ఘటన ఏన్కూరు మండలం టి.ఎల్.పేట గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో చోటుచేసుకుంది.

రైతు తెలిపిన వివరాల ప్రకారం టి.ఎల్.పేట గ్రామపంచాయతీ పరిధిలో కౌలు రైతు చిట్టి మోతుల నాగేశ్వరరావు, తండ్రి వెంకటేశ్వర్లు సుమారు పది ఎకరాల్లో చెరుకు పంట సాగు చేస్తున్నాడు. పంట కోతకు సిద్ధమవుతున్న సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా చెరుకు తోటలో మంటలు చెలరేగాయి. ఎండిన చెరుకు ఆకులు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించి కొద్దిసేపటికే తోట మొత్తం దగ్ధమైంది. దీంతో రైతు ఆశలు, నెలల తరబడి చేసిన కష్టం కళ్లముందే బూడిదగా మారింది.

సమాచారం అందుకున్న వెంటనే రైతు ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ చెరుకు తోటకు వెళ్లే చెరువు కట్ట రహదారి సక్రమంగా లేకపోవడంతో ఫైర్ ఇంజన్ తోట వద్దకు చేరుకోలేకపోయింది. దీంతో మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించలేని పరిస్థితి ఏర్పడి వెనుదిరగాల్సి వచ్చింది. ఫైర్ ఇంజన్ తోట వద్దకు చేరి ఉంటే మంటలను కొంతమేర అదుపులోకి తీసుకురాగలిగే అవకాశం ఉండేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చెరుకు తోటతో పాటు పంట సాగుకు వినియోగించిన సుమారు 40 నుంచి 50 పైపు గొట్టాలు కూడా మంటల్లో పూర్తిగా కాలిపోయినట్లు రైతు తెలిపారు. చేతికొచ్చిన పంట కళ్లముందే కాలిపోవడంతో రైతు నాగేశ్వరరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టంతో పాటు సాగు సామగ్రి కూడా దగ్ధం కావడంతో తన కుటుంబంపై ఆర్థిక భారం పడిందని తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజన్ కూడా వెళ్లలేని విధంగా చెరువు కట్ట రహదారి అధ్వానంగా ఉండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతును ఆదుకోవాలని, చెరువు కట్ట రహదారిని మెరుగుపరిచి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక వాహనాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రేపు కొత్తూరులో రవీందర్ యాదవ్ పుట్టినరోజు

- ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో ఉదయం 9 గంటలకు
- బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ తప్పకుండా హాజరు కావాలి
- బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత,మండల పార్టీ అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్



సి కే న్యూస్ కొత్తూరు మున్సిపాలిటీలో రేపు ఉదయం 9 గంటలకు ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత, మండల పార్టీ అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ కౌన్సిలర్స్,సర్పంచులు, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డ్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారి కోరారు

# చికిత్స పొందుతున్న తిమ్మప్ప ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సీకే న్యూస్ ప్రతినిధి గద్వాల్: ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని సైఫా హాస్పిటల్ నందు కేటీదొడ్డి మండల కేంద్రానికి చెందిన గద్వాల తిమ్మప్ప కాలుకి ఫ్యాక్చర్ అయి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ కు వెళ్లి,ఆయనను పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకొని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.....

వీరి వెంట,మాజీ సర్పంచు లక్ష్మీకాంత్ రెడ్డి,బీచుపల్లి,చక్రిధర్ రెడ్డి,శేఖర్ నాయుడు,తిరుమలేష్,రఘు నాయుడు,గంగాధర్,రాము,అరవిందు,నరసింహులు,మరియు నాయకులు తదితరులు ఉన్నారు..

# విఘ్నేశ్వరుని తోడుతో... సర్వ విఘ్నాలు దూరం

- ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ రెడ్డి
- పట్టణంలో వినాయక మండపాలలో పూజా,మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు
- హాజరైన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



షాద్ నగర్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా సాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని టీచర్స్ కాలనిలో కంటెస్టెడ్ కౌన్సిలర్ రాజేందర్ సింగ్,విజయ్ నగర్ కాలనీ లో భక్తులు ఏర్పాటు చేసిన పూజా మరియు అన్నవితరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమాలను ఆయన ప్రారంభించి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని తోడుతో సమాజానికి, ప్రజలందరికీ ఉన్న సర్వ విఘ్నాలు దూరం కావాలని" ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనితా రఘునాథ్ యాదవ్,ఎస్పీ శివ,మాజీ పిసిఎస్ చైర్మన్ జగదీశ్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు చింటూ ప్రతాప్ రెడ్డి,కానుగు అనంతయ్య,ఈశ్వర్ రాజు,చెట్ల నర్సిమ,పాలమకుల చెన్నయ్య,చిన్న యాదగిరి కంటెస్టెడ్ కౌన్సిలర్లు నక్కల వెంకటేష్ గౌడ్,రాజేందర్ సింగ్, మాజీ సర్పంచులు చక్కటి వెంకటేష్ యాదవ్,యారం శేఖర్ రెడ్డి,నాయకులు చక్రం రెడ్డి,శ్రీకాంత్ గౌడ్, మనోహర్ రెడ్డి,అల్లాడ శేఖర్,సంజీవ రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కుమారుని జన్మదిన వేడుకలు

ధర్మవరం సి కె న్యూస్ ప్రతినిధి ధర్మవరం మాజీ శాసనసభ్యులు గోనుగుంట్ల సూర్యనారాయణ కుమారుడు యువ నాయకుడు గోనుగుంట్ల నితిన్ సాయు పుట్టిన రోజు సందర్భంగా ప్రియాంక నగర్ లోని సూరి వ్యక్తిగత కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి ధర్మవరం అభివృద్ధికి చేసిన కార్యక్రమాలను వారు వివరించారు.త్వరలో రాజకీయాల్లో తిరిగి రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మహిళలు పద్మావతమ్మ,సుజాతమ్మ,ప్రభావతి,అరుణ, ఏలుకుంట్ల అప్పస్వామి, పెద్దాయప్ప,చెన్నారెడ్డి, బిల్వంపల్లి నారాయణ స్వామి, రామకృష్ణ,బొడిగల గిరి,నారాయణ స్వామి యాదవ్,చిలకం సూర్యనారాయణ రెడ్డి,రాప్తాటిరాము, గోపాలకృష్ణ,కట్టుబడి వీరన్న,దర్శినమల నాగరాజు, మలకాపురం హరి,బాల,బాబయ్య,సూరి,పోతుకుంట మధు,రామకృష్ణ, సూరి,శ్రీనివాసులు, మల్లేనిపల్లి రాజు,సుబ్బరావుపేట గంగాధర్,షెక్షావలి, తిప్పేపల్లి శ్రీరాములు,జయశంకర్,రాజారెడ్డి,ఇమాం సాబ్,అంజినాయక్, గొడ్డుమర్రి క్రిష్ట, నారాయణ,



రామాంజి, వన్నూరప్ప,ఓబులనాయుని పల్లి రామకృష్ణ, క్రిష్ణంరాజు,నగేష్, లచ్చేనాయక్,ధర్మపురి రాజు,గంధమనేని నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీహరి వారసుడి యాక్షన్ హంగామా

దివంగత నటుడు, రియల్ స్టార్ శ్రీహరి వారసుడిగా ఆయన కుమారుడు మేఘాంశ్ హీరోగా పరిచయమవుతున్న తాజా చిత్రం 'ఆస్మాన్'. రామ్‌నందన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ హార్రర్ సినిమాకు సంబంధించిన టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. "మీరిప్పుడు గొంగళి పురుగు దశలో ఉన్నారు. అది దాటి సీతాకోకచిలుక దశలోకి మారాలి" అనే ఆసక్తికరమైన డైలాగ్‌తో ప్రారంభమైన ఈ టీజర్ ఆద్యంతం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఒక చర్చి బ్యాక్‌డ్రాప్, మిస్టరీ ట్రాన్స్‌లో ఉన్న వ్యక్తులు, హీరోయిన్ కోసం హీరో చేసే పోరాట సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి. సస్పెన్స్ మరియు థ్రిల్లింగ్ అంశాలతో సాగే ఈ చిత్రంలో మేఘాంశ్ రగ్గడ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. శ్రీ క్లింకార సెల్యులాయిడ్ బ్యానర్‌పై కొండారు శ్రీనివాస్ రావు సమర్పణలో సినిమా రూపొందుతోంది. ఇందులో మేఘాంశ్ సరసన రాయంచ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రవి వర్మ, కమల్ కేశవ, దీపక్, నిఖిల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ, కన్నడ మరియు అరబిక్ భాషల్లో కూడా ఈ చిత్రాన్ని పాన్-ఇండియా రేంజ్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే సినిమా అధికారిక విడుదల తేదీని ప్రకటించనున్నారు. శ్రీహరి లెగసీని కొనసాగిస్తూ మేఘాంశ్ ఈ చిత్రంతో ఎలాంటి విజయాన్ని అందుకుంటారో వేచి చూడాలి.

## 'ఏదో బాగుందే' అన్న శ్రీవిష్ణు



అఖిల్ రాజ్ లీడ్ రోల్‌తో వస్తోన్న టైమ్ లూప్ థ్రిల్లర్ చిత్రం 'ఏ నిమిషానికి ఏమి జరుగునో'. లక్కీ మీడియా, కేడీ అండ్ కో పతాకాలపై ప్రముఖ నిర్మాతలు బెక్కెం వేణుగోపాల్, దీవెల శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి సాయితేజ దర్శకుడు. రతిక హీరోయిన్. సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్స్‌లో ఉంది. తాజాగా చిత్రం నుంచి మేకర్స్ విడుదల చేసిన ప్రత్యేకమైన ప్రచార గీతం ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. సినిమాకు సంబంధించి కృష్ణకాంత్ కలం నుండి జాలువారిన 'ఏదో బాగుందే..' అనే మధురమైన లిరికల్ వీడియో సాంగ్‌ను టాలీవుడ్ యువ హీరో శ్రీవిష్ణు లాంచ్ చేశారు. సాంగ్ రిలీజ్ అనంతరం శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఈ పాట ఎంతో ఫ్రెష్‌గా ఉండటమే కాకుండా విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. శశాంక్ తిరుపతి అందించిన సంగీతం శ్రోతలను ఇట్టే ఆకట్టుకుంటుందని, సినిమా టైటిల్ నుంచి ప్రతీ అంశం సరికొత్తగా కనిపిస్తోందని కొనియాడారు. ముఖ్యంగా తెలుగు తెరపై చాలా అరుదుగా వచ్చే 'టైమ్ లూప్' జోనర్‌లో చిత్రాన్ని తెరకెక్కించడం విశేషమని, సినిమా యూనిట్ అందరికీ మంచి విజయం సాధించి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. శశాంక్ తిరుపతి సంగీతం రవికిరణ్ బోయడపు సినిమాటోగ్రఫీ సమకూర్చారు. అఖిల్ రాజ్, రతికలతోపాటు షైనింగ్ ఫణి, రాజేష్ ఉల్లి తదితర నూతన నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కో-ప్రొడ్యూసర్లుగా ఠాగూర్, నితీష్, నిఖిల్ వ్యవహరిస్తుండగా, రచన, దర్శకత్వ బాధ్యతలను సాయితేజ విజయవంతంగా నిర్వర్తించారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న విభిన్నమైన కథాచిత్రం అక్టోబర్ 2న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



## అడివి శేష్ స్పై థ్రిల్లర్‌కు డేట్ లాక్!

టాలీవుడ్‌లో సరికొత్త ట్రెండ్‌ను సృష్టించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'గూఢచారి'కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న 'జీ2' విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ పాన్-ఇండియా భారీ ప్రాజెక్ట్‌ను ఫిబ్రవరి 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర యూనిట్‌కు సన్నిహిత వర్గాలనుంచి ఈ సమాచారం బయటకు వచ్చింది. ఈ స్పై థ్రిల్లర్ చిత్రాన్ని ఫిబ్రవరి మొదటి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయడానికి డేట్ లాక్ చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చివరి దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలోనే చిత్ర బృందం నుంచి విడుదల తేదీకి సంబంధించి అధికారిక పోస్టర్ రానుంది. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, వామికా గబ్బి, మధుశాలిని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




## 'ఎల్లమ్మ' హీరోయిన్ అనంతిక

టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటైన 'ఎల్లమ్మ' సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ వేణు ఎల్దండి దర్శకత్వంలో, రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ భారీ చిత్రంలో హీరోయిన్‌గా యువ నటి అనంతిక సనిల్‌కుమార్ నటించబోతున్నట్టు సమాచారం. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ త్వరలోనే అధికారికంగా ప్రకటించబోతున్నట్లు సమాచారం. 'బలగం'వంటి ఎమోషనల్ అండ్ సక్సెస్ ఫుల్ సినిమా తర్వాత వేణు ఎల్దండి తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమాలో నాయిక పాత్రకు తగినట్టుగా అనంతిక సనిల్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. నటనకు ఆస్కారం ఉన్న ఈ పాత్రలో ఆమె తన పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను మెప్పించనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.

## హాట్ స్టార్!






## ఓటీటీలోనూ సూర్య జోరు..

కోలీవుడ్ స్టార్ హీరో ది వన్ సూర్య హీరోగా మమితా బైజు హీరోయిన్‌గా దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కించిన ఫ్యామిలీ డ్రామానే విశ్వనాథ్ అండ్ సన్స్. క్లాస్ సినిమాగా వచ్చి సూర్య కెరీర్‌లో రెండో అతిపెద్ద గ్రాసర్‌గా ఈ సినిమా నిలిచింది. అయితే ఈ సినిమా ఇటీవల ఓటీటీలోకి కూడా రాగా ఇక్కడా భారీ రెస్పాన్స్ కొల్లగొట్టింది. కేవలం మూడే రోజుల్లో 5.5 మిలియన్‌కి పైగా వ్యూస్ సాధించి సౌత్ ఓటీటీ దగ్గర క్రేజీ రికార్డ్ సాధించింది. ఇక అంతేకాకుండా గ్లోబల్ ఛార్ట్స్‌లో కూడా సినిమా షైన్ అయ్యింది. గ్లోబల్‌గా నాన్ ఇంగ్లీష్ ట్రెండింగ్ లిస్ట్‌లో ప్రస్తుతం టాప్ 3లో ఈ సినిమా ట్రెండ్ అవుతూ ఉండడం విశేషం. దీనితో కేవలం థియేటర్స్‌లోనే కాకుండా ఓటీటీలో కూడా సినిమా మంచి హిట్ రెస్పాన్స్ అందుకుంది అని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. అలాగే నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించారు.

## రూ.1000 కోట్ల హీరోయిన్ మమిత బైజు

మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చి అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్, కోలీవుడ్ సహా దక్షిణాది సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి మమిత బైజు. గత ఏడాది కాలంలో ఆమె నటించిన చిత్రాలు వరుస విజయాలు సాధించడమే కాకుండా, కలిపి ఏకంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టడం విశేషం. సహజ నటన, తనదైన శైలితో యూత్‌ను ఆకట్టుకుంటున్న ఆమె ప్రస్తుతం సౌత్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా నిలుస్తున్నారు. కేరళలోని కొట్టాయంకు చెందిన మమిత 2016లో 'పావడ' చిత్రంతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించారు. అనంతరం పలు సినిమాల్లో నటించిన ఆమెకు 'ప్రేమలు' చిత్రం మంచి బ్రేక్ ఇచ్చింది. అందులోని 'రీను' పాత్రతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువయ్యారు. ఆ తర్వాత ఆమె నటించిన చిత్రాలు వరుసగా విజయాలు సాధించాయి. గత ఏడాది కాలంలో విజయ్‌తో నటించిన చిత్రం రూ.300 కోట్లకు పైగా, ప్రదీప్ రంగనాథన్‌తో చేసిన సినిమా రూ.100 కోట్లు, సూర్య నటిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ.260 కోట్లు, ధనుష్‌తో చేసిన 'కర' రూ.55 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. మరోవైపు 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' రూ.310 కోట్లకు పైగా వసూళ్లు సాధిస్తోంది. ఇలా ఆమె నటించిన చిత్రాలు ఏడాది వ్యవధిలోనే రూ.1000 కోట్ల మార్క్ దాటడం విశేషం. విభిన్న పాత్రల్లో సహజంగా నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మమిత, మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు.

